
# నవభూమి

## జిల్లా అనుబంధం

03 ఆగస్టు,2025 ఆదివారం పేజీలు:7

www.epaper.navabhoomi.in




# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం

- ఆదివాసీ సంఘాల సమన్వయ సమావేశం
- పాల్గొన్న ఐటీడీఏ పీవో బి రాహుల్





**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** ఆగస్టు మాసం 9వ తేదీన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఎటువంటి లోటు పాట్లు జరగకుండా గత సంవత్సరం కంటే ఘనంగా జరుపుకోవడానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆదివాసి గిరిజన సంఘ నాయకులకు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. శనివారం నాడు ఐటిడిఏ సమావేశం మందిరంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ఆదివాసి తెగల సంఘాల నాయకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ మారుమూల ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజన తెగలు ఘనంగా జరుపుకునే వేడుకను తెలంగాణ ప్రభుత్వం ఆదేశానుసారం ఐటిడిఏ తరపున ఆగస్టు 9వ తారీఖు నాడు అందరూ కలిసి ఐకమత్యంగా ఉంటూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఆదివాసి గిరిజనుల సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వం తరఫున విడుదలైన సంక్షేమ పథకాల చాయ చిత్ర ప్రదర్శనశాలల ఏర్పాట్లు, ట్రైబల్ కల్చర్, మహనీయులకు శ్రద్ధాంజలి ఘటించడం, అన్ని ఆదివాసి సంఘాలతో ఘనంగా ర్యాలీ నిర్వహించడం, ప్రముఖుల ప్రసంగాలతో పాటు, ఆదివాసి గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు మరియు వ్యవసాయం చేసుకునేటప్పుడు భూమి పండుగ చేయడం వారి యొక్క ఆచారమని అలాగే వారి యొక్క హక్కులను కాపాడుకోవడానికి సమాజానికి తెలియజేసే స్థాయికి ఈరోజు ఆదివాసి గిరిజనులు ఎదిగారని వీరి సంక్షేమం కోసం ఐటీడీఏ ను ఏర్పాటు చేయడం జరిగిందని, సమన్వయ కమిటీ సభ్యులు అందరూ కోఆర్డినేషన్తో ఏ తప్పులు జరగకుండా చూడాలని, గిరిజన భవనంలో జరిగే కార్యక్రమంలో అన్ని సంఘాల నాయకులకు మాట్లాడడానికి అవకాశం కల్పించే విధంగా చూడాలని, అలాగే సన్మాన గ్రహీతలను కూడా మీరే గుర్తించి జాబితా అందించాలని, ఈ సంవత్సరం వినుత్నంగా ఆదివాసి తెగల ఇలవేల్పుల గ్రంథం పాతతరం గిరిజన పెద్దలను అడిగి తెలుసుకుని సేకరిస్తున్నామని 500 సంవత్సరాల క్రితం ఆచరించిన గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు వారి గోత్రాలు 3000 సంవత్సరాలైనా చెక్కుచెదరకుండా ఉండడానికి మరియు రాబోయే తరానికి తెలియజేయడానికి వివిధ తెగల తలపతులు, ఆర్తి బిడ్డల సమక్షంలో సేకరించిన వివరాలను పూర్తిస్థాయిలో రూపొందించి ఆగస్టు 9న ఆవిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని అందుకు కార్యాచరణ కమిటీ సభ్యులు మీ యొక్క సలహాలు సూచనలు అందించి ఇలవేల్పుల గ్రంథమును పూర్తిస్థాయిలో రూపుదిద్దుకునేలా సహకారం అందించాలని, అలాగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు మరియు అధికారులతో ఐక్య కార్యాచరణ కమిటీ నియమించి కమిటీ సూచనలు మేరకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని, ఆదివాసి సంఘ నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, మేనేజర్ ఆదినారాయణ వివిధ ఆదివాసి సంఘాల నాయకులు రమణయ్య, ఉదయం కృష్ణ, చినబాబు దొర, కుంజ ధర్మ, మురల రమేష్, శ్రీరామ్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను సంఘ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు.



# భద్రాద్రి జిల్లాకు రాష్ట్ర స్థాయి సంపూర్ణత అభియాన్ అవార్డు

- గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న కలెక్టర్ కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**కొత్తగూడెం జూలై 2 నవభూమి ప్రతినిధి:** వెనుకబడిన జిల్లాల ప్రగతికి కేంద్ర ప్రభుత్వం,నీతి ఆయోగ్ తీసుకొచ్చిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో అభివృద్ధి సూచికలన్నింటినీ సమర్థంగా సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా రాజ్ భవన్‌లో శనివారం నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర రవాణా శాఖ,బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు అవార్డు ప్రధానం చేశారు. నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధిలో భాగంగా విద్య, ఆరోగ్యం, వైద్యం,వ్యవసాయం, మౌలిక వసతులు,సామాజిక సంక్షేమం వంటి ఆరు ముఖ్య సూచికలపై 100 శాతం అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమం చేపట్టబడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఈ ఆరు సూచికలలో మూడు సూచికలపై శాతం సంపూర్ణత సాధించి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అంతేకాక, గుండాల మండలం బ్లాక్ స్థాయిలో ఐదు సూచికలను విజయవంతంగా పూర్తి చేసి ఆకాంక్షిత బ్లాక్‌లలో అగ్రస్థానంలో నిలిచింది. నీతి ఆయోగ్ అధికారి బృందాలు చేసిన సమీక్షల ఆధారంగా జిల్లా స్థాయిలో భద్రాద్రి కొత్తగూడెం ను అవార్డు కోసం ఎంపిక చేయడం జరిగింది.

కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ

ఈ అవార్డు రావడం జిల్లాలోని అధికార యంత్రాంగం, మండల అధికారులు, గ్రామస్థాయి సిబ్బంది, ప్రజల చొరవకు గుర్తింపుగా నిలిచింది అని అన్నారు. ప్రతి గ్రామానికీ అభివృద్ధి కల్పించాలన్న సంకల్పంతో అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి అని, ప్రతి సూచికపై కట్టుదిట్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లడం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు.

ఈ అవార్డు మాకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. అభివృద్ధిలో స్థిరత్వం ఉండాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం. ముందుగానే ప్రణాళికలు రూపొందించి, సమర్థవంతంగా అమలు చేస్తే మరింత ప్రగతి సాధించవచ్చు అన్నారు.భవిష్యత్తులో జిల్లా మరిన్ని రంగాల్లో ఆదర్శంగా నిలబడేలా చర్యలు కొనసాగుతాయని కలెక్టర్ తెలిపారు.

# ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి - డీఎల్పీవో రాంబాబు

**కారేపల్లి, నవభూమి , ఆగష్టు 2:** ఇంటి పన్నులు వసూళ్లు డిసెంబర్ చివరినాటికి నూరు శాతం పూర్తి చేయాలని ఖమ్మం డివిజన్ పంచాయతీ అధికారు రాంబాబు ఆదేశించారు. శనివారం కారేపల్లి మండల పరిషత్ సమావేశమందిరంలో కారేపల్లి, కామేపల్లి మండలాల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈసమావేశంలో డీఎల్పీవో మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల ప్రభలకుండా పారిశుధ్య పనులు నిరంతరం చేయించాలన్నారు. నీటి నిల్వలు ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని బయటకు పంపించాలన్నారు. పంపించే మార్గం లేకుంటే నిల్వ ప్రదేశంలో అయిల్ బాల్స్ వేయటం, తిమోస్ పాస్ చల్లించాలన్నారు. పంచాయతీ పరిశుభ్రంగా ఉండేలా రహదారికి ఇరువైపుస పిచ్చిమొక్కలు, తుప్పలు లేకుండా చూడాలన్నారు. గ్రామాల్లో వైద్యసిబ్బంది, అంగన్‌వాడీలతో సమన్వయంగా ఉంటూవ్యాధుల భారిన పడిన వారిని గుర్తించికి వారి కి వైద్యం అందేలా చేయాలన్నారు. ప్రతి గ్రామంలో డ్రైడే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి మేజింగ్ స్టేట్‌మెంట్లు పంచాయతీ, వార్డుల వారిగా జాగ్రత్తపరచాలని సూచించారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి, తిరుమలాయపాలెం ఎంపీవో లు రవీంద్రప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణ పాల్గొన్నారు.



# ఏటీసీ పోస్టల్ ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఏటిసి పోస్టర్ ను శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమితి సింగారంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి ఐటిఐ లో ఒక ఏటిసి కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఏటీసీలో నేటి యువతకు కావలసిన ఆధునిక సాంకేతిక కోర్సులు ఏర్పాటు చేశారన్నారు. ఆ కోర్సులకు సంబంధించిన ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న టీ గెట్ లో భాగంగా యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఏటీసీల్లో ఆధునిక సాంకేతిక శిక్షణను అందించడం జరుగుతుందన్నారు. ఇటువంటి అవకాశాలను నేటి యువత సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి శ్రీనివాసరావు, మణుగూరు ప్రభుత్వ ఐటి ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి, ఏటీవోలు ఎం శ్రీనివాసరావు, జి వి కృష్ణారావు, ఏ నరసయ్య, శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్



**తల్లాడ, నవభూమి, ఆగష్టు 2:** చల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల పంచాయతీ సెక్రెటరీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ లో పీఎంఏవై, సెక్రటరీల అటెండెన్స్, పంచాయతీలలో పాశుద్ధ్య అంశాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క పంచాయతీ సెక్రెటరీ అటెండ్ విషయంలో ఆలస్యం చేయకూడదని. స్థానిక ఎన్నికల ఓట్లు పరిశీలన పనులు తురథిగతం చేయాలని. పీ.ఎంఏ వై సర్వేని వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సురేష్ బాబు తో పాటు పంచాయతీ సెక్రెటరీ, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో అమ్మవారికి లక్ష పుష్పార్చన

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని ఫతేనగర్ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శనివారం సందర్భంగా భక్తిరసభరితంగా లక్ష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ శివపురం రామయోగి గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవానికి భక్తులు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వివిధ రకాల సువాసన పుష్పాలతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు హారతులు సమర్పించి, శ్రావణ మాసంలోని పవిత్రతను స్మరించుకుంటూ భక్తి గీతాలు ఆలపించారు. ఆలయ ప్రాంగణం ఓం శక్తి%ెూ% జై శక్తి నినాదాలతో మారుమ్రోగింది.

# శభాష్..ప్రభు దయాల్!

## ■ కొత్తగూడెం ఎంఈఓను ప్రశంసించిన రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి










**కొత్తగూడెం ఆగస్టు 2 నవభూమి బ్యూరో:** ఇటీవలే రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి డాక్టర్ యోగితరాణా ఉభయ ఖమ్మం జిల్లాలను ఆకస్మికంగా సందర్శించి పలు పాఠశాలలను తనిఖీ చేశారు. చివరిలో పాఠశాలల పనితీరుపై మూడు గంటల రివ్యూ నిర్వహించారు. ఈ క్రమంలో కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభుదయాల్ పనితీరును తెలుసుకొని ప్రత్యేకంగా లేఖ ద్వారా ప్రశంసించారు. రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గా విధులు నిర్వహిస్తూనే, రోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ మండలంలోని సకల ప్రభుత్వ పాఠశాలలను అన్నింటిని క్రమంగా సందర్శిస్తూ, ఎప్పటికప్పుడు సలహాలను సూచనలను ఇస్తూ పాఠశాల సందర్శనలో మొదటి స్థానం సాధించడం పట్ల, మండలంలో అన్ని పాఠశాలల్లో ప్రభుత్వ పథకాలను క్రమంగా అమలుపరుస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బీద విద్యార్థులకు అవసరమయ్యే విద్యావసరాలను తీరుస్తూ, మానవతా దృక్పథంతో కలిగి ఉండడం పట్ల ప్రత్యేకంగా ప్రశంసించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా మొదటి నుండి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తూ, ఉత్తమ ఫలితాలను సాధించడం పట్ల హర్షం ప్రకటించారు. ప్రత్యేక మాదిరి ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయలుగా, ఎంఈఓ గా సమర్ధవంతంగా విధులను నిర్వహిస్తూ విద్యారంగ అభివృద్ధి నిమిత్తం పలు పరిశోధన పత్రాలను, సూచనలను సమర్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో గిరిజన బీఈడీ కళాశాల భద్రాచలంలో ప్రిన్సిపాల్ గా పనిచేసి కళాశాల పేరును జాతీయ ఉపాధ్యాయ మండలి న్యూఢిల్లీ స్థాయిలో ఉంచారు. తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మేదరబస్తీ పాఠశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. రామవరం హైస్కూలు నకు బదిలీ కాక ముందు మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ప్రతి ఏటా ఒక ట్రిపుల్ ఐటి బాసర సీట్లు, ప్రతి సంవత్సరం 10వ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం రామవరం ప్రభుత్వ హైస్కూల్ తో పాటు మండల విద్యాశాఖను సమర్ధవంతంగా నిర్వహిస్తూ రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి చే గుర్తించబడ్డారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**టేకులపల్లి ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** జిల్లా మలేరియా అధికారిణి డాక్టర్ స్పందన శనివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ల్యాబ్ లో చేస్తున్న రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకుని సంబంధించిన రికార్డులని పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్ రాజుకి తగిన సూచనలు సలహాలు ఇచ్చి, జ్వరం లక్షణాలు ఉన్న వారికి డెంగ్యూ, మలేరియా నిర్ధారణ కొరకు త్వరితగతిన ఫలితం తేలే ఆర్డిటి పరీక్షలు నిర్వహించి, ఎలీసా పరీక్ష నిర్ధారణ కొరకు తెలంగాణ హబ్ పరీక్షా కేంద్రానికి రక్త నమోనాలను పంపించ వలసిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఈ సీజన్ లో వచ్చే వ్యాధులపై బాగా దృష్టి పెట్టాలని, అలాగే దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులు, దోమలు పుట్టకుండా, పెరిగిన దోమలు కుట్టకుండా ఉండడానికి అవసరమైన రక్షణ చర్యలపై ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం, మంగళవారం డ్రై డే విధిగా నిర్వహించాలని, జ్వర పీడితులను గుర్తించడానికి ప్రతి నెల 7వ తారీకు నుండి 17వ తారీకు వరకు గ్రామాలలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం డెంగ్యూ, మలేరియా నమోదైన హైరిస్క్ గ్రామాలలో ప్రత్యేక సర్వే చేసి, అనుమానితుల్ని గుర్తించి, తగు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేపించాలని పారామెడికల్ సిబ్బందిని ఆదేశించారు. గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది సహకారం తీసుకొని గ్రామాలలో చెత్తాచెదారం నీటి నిల్వలు లేకుండా చేయడం వల్ల ఈ సీజనల్ వ్యాధుల్ని మనం సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని డాక్టర్ స్పందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, స్టాఫ్ నర్స్ జగదాంబ, సూపర్వైజర్ నాగు బండి వెంకటేశ్వర్లు, కౌసల్య సింగ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, ఫార్మసిస్ట్ కిరణ్ కుమారి పాల్గొన్నారు

# పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి చర్యలు

## ■ అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 2 :** పెండింగ్ భూసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి అన్నారు.రెవిన్యూ సదస్సులలో రైతులు అందించిన దరఖాస్తులను,పెండింగ్ లో ఉన్న రైతుల భూసమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు.తహసిల్దార్ కార్యాల యాన్ని శనివారం శ్రీనివాస రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగుమాడు గ్రామంలో నిర్వహించిన రీ సర్వే ప్రక్రియ,రెవెన్యూ సదస్సులలో రైతులుఅందించిన భూసమస్యల దర ఖాస్తులను,వాటి స్థితి గతులను,భూ భారతి పోర్టల్ తదితరఅంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. రెవెన్యూసదస్సులో వచ్చిన భూసమస్య ల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మన్నె ఉషా శారద,ఆర్ఐ రవికుమార్, జగదీష్, సర్వేయర్ రాజశేఖర్, ఏఎస్ఓ జాన్దర్గాసాహెబ్, యుడిసి, చందు సురేష్,బాబా,జానీ,శేషు,వెంకటేశ్వరరావు, షఫీ, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



## జయహెూ భట్టి విక్రమార్క



**చింతకాని, నవభూమి, ఆగస్టు 2:** జయహెూ మల్లు భట్టి విక్రమార్క అని రేషన్ కార్డు లబ్ధిదారులు నినదించారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసిన నేపథ్యంలో భట్టి విక్రమార్క చిత్రపటానికి చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో లబ్ధిదారుతో కలిసి గ్రామ కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా లింగం రాంబాబు మాట్లాడుతూ పదేళ్లుగా ఆశగా ఎదురు చూస్తున్న పేద ప్రజలకు రేషన్ కార్డులు అందించిన ఘనత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కే దక్కుతుందన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా భట్టి విక్రమార్క ప్రతి కుటుంబానికి చేరువయ్యారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆనం ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపరెడ్డి రవీందర్ రెడ్డి, లింగం రాధాకృష్ణ, మండే చంద్రయ్య, మారెళ్ళ రాజిరెడ్డి, ఇనుకుళ్ళ తిరుపతిరెడ్డి, తాళ్లూరి నాగరాజు, కోలా నాగరాజు, గ్రామ యువకులు, రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం



**గార్ల, నవభూమి, ఆగస్టు 2:** రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, ఇందిరమ్మ రాజ్యం లో రైతులంతా సంతోషంగా ఉండాలని, ఎన్నో రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య, రైతు సంక్షేమ కమీషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. రైతు సాగు న్యాయ యాత్ర శనివారం గార్ల మండలానికి చేరుకొని మర్రి గూడెం శివారు లోని భూక్యా రాజు పత్తి పంట పొలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం పై రైతులు దృష్టి సారించాలని, నకిలీ విత్తనాలు అరికట్టాడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు కమీషన్ ను ఏర్పాటు చేసిందని, రైతులు కమీషన్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మరో కమీషన్ సభ్యుడు రాం రెడ్డి గోపాల్ రెడ్డి, బి. హరి వెంకట ప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీఫ్ సంస్థ సభ్యులు జీవన్, అభిలాష్, మల్లేష్, ప్రవీణ్, గార్ల తహశీల్దార్ శారద, ఏ ఎం సి అభిలాష్, ఆనంద్, ప్రవీణ్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాం బాబు,గార్ల మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, గార్ల మాజీ ఎంపీపీ మాలోతు వెంకట్ లాల్, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్, ఏఈఓలు కిరణ్ , రాజ్యలక్ష్మి, పూజిత, మేఘన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

## కీసర సీఐను కలిసి కౌకుట్ల రాహుల్ రెడ్డి

**కీసర, జులై2,(నవభూమి న్యూస్):** కీసర నూతన సీఐగా ఆర్కపల్లి ఆంజనేయులు బుధవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శనివారం కీసర సీఐ ఆంజనేయులుని నాగారం పట్టణ బీజేపీ యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సాయికుమార్, సాయికిరణ్, వామన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

## కొమరారం పిహెచ్‌సి ముందు పీఓడబ్ల్యూ, పివైఎల్ ఆందోళన

- ఖాళీగా ఉన్న డాక్టర్, నర్స్, ఫార్మాసిస్ట్ పోస్టులని వెంటనే భర్తీ చేయాలి
- అన్ని రకాల రక్త పరీక్షలు పిహెచ్‌సిలోనే నిర్వహించాలి
- పాము, తేలు, కుక్క కాటు వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉండాలి
- సీజనల్ వ్యాధులను అరికట్టాలి





**ఇల్లెందు రూరల్ ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) ముందు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ప్రగతిశీల మహిళా సంఘం(పిఓడబ్ల్యు) ఆధ్వర్యంలో శనివారం ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పి వైఎల్ కొమరారం గ్రామ అధ్యక్షులు బాధాత్ రమేష్‌లి అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలు యద్దలపల్లి సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) మండల కార్యదర్శి ఎలుగు శాంతరావులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర%శీ% లో ప్రభుత్వ హాస్పిటల్స్ లో లో వందల సంఖ్యలో డాక్టర్, ఎఎన్ఎం, నర్సింగ్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్ట్ పోస్టులు ఖాళీ గా ఉన్నాయని, సరైన సౌకర్యం సిబ్బంది కొరత అలా ఉంచితే రోగులకు హాస్పిటల్స్ లో కనీస సౌకర్యాలు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చాక అన్ని శాఖలలో ఉన్న కాంట్రాక్టర్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలకులు వైద్యరంగంలో కాంట్రాక్టర్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న వేలాదిమంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం నాణ్యమైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలం అయిందని ప్రభుత్వ హాస్పిటల్స్ లో అరకొర ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం లేక పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళితే వైద్యం కోసం అప్పుల పాలై ఆస్తులు అమ్ముకుంటున్నారని అన్నారు. వర్షాకాల సీజన్లో రీజనల్ వ్యాధులైన టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి విశ జ్వరాలు ప్రజల కుండ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాము, కుక్క కాటు కు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని లేనియెడల ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు)ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని తెలిపారు. సోమవారం జరిగే డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుర్రి పద్మ, గుగులోత్ కమల, తనకం పద్మ, ఇస్లావత్ బుజ్జి, ఇరుప సమ్మక్క, పసుపులేటి సతీష్, భూక్యా పాషా, ఇస్లావత్ కోటేష్, కాంపాటి రాములు, ధరావత్ దేవా, వాంకుడోత్ శంకర్, తనకం సత్యం, కుంజ సమ్మన్న, భూక్యా బద్రు, పిల్లి జార్జి పాల్గొన్నారు

## రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా

# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్ర

- రైతులు చట్టాలపై అవగాహన అలవర్చుకొని వినియోగించుకొని అభివృద్ధి చెందాలి
- రైతాంగ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం దోహదం
- కామేపల్లి సాగు న్యాయయాత్ర సదస్సులో
- ఎమ్మెల్యే కోరం కనకయ్య,రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి




**కామేపల్లి,నవభూమి,ఆగష్టు 2 :** రైతులకు చట్టాలను చుట్టాలు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాగు న్యాయ యాత్రను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య,రాష్ట్ర అగ్రికల్చర్ రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కామేపల్లి రైతు వేదికలో నిర్వహించిన సాగు న్యాయ యాత్ర సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు.రైతులకు చట్టాలపై అవగాహన కల్పించడంతోపాటు రైతుల సాగుకు న్యాయ సేవలు అందించేందుకు సాగు న్యాయ యాత్ర నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి ద్వారా రై తుల అన్ని సమస్యలు పరిష్కరించటం జరుగుతుందని రైతులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానం చెప్పారు.రాష్ట్రంలో సర్వే నంబర్ల లో ఉన్న భూమి కంటే 1 లక్ష50 వేల ఎకరాలు అదనంగా గత ప్రభుత్వం రికార్డులలో ఎక్కిం చిందని వెల్లడించారు.భూభారతి చట్టం అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని తెలిపారు.ఎం తోకాలంగా పోడు సాగు చేసుకుంటున్న భూము లు 7 లక్షల ఎకరాలు రెండు లక్షల మంది రైతుల పేరు మీద పట్టాలయ్యాయని మిగతా పోడు భూములు కూడ రికార్డులో ఎక్కాల్సి ఉందని వెల్లడించారు.తెలంగాణ ప్రభుత్వం రైతు కమిష న్ ఏర్పాటు చేసిందని నకిలీ విత్తనాల వల్ల నష్ట పోయిన రైతులకు కంపెనీల నుండి పరిహారం ఇప్పించడం జరుగుతుందన్నారు. రైతులు చట్టాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు.తొలుత పాత లింగాల,కొత్త లింగాలలో సాగు న్యాయ యాత్ర బృందం రైతుల పంట పొలాలను,నర్సరీలను పరిశీలించారు.రై తులను అడిగి సాగు వివరాలు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సి హెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్,అగ్రికల్చర్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు,మండల అగ్రికల్చర్ ఆఫీసర్ బి.తారా దేవి,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.రాంబా బు,డైరెక్టర్ మాలోత్ బావ్ సింగ్, ఏపీఎం మాదా సు వెంకట రామారావు, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు,కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,ఆ త్మ డైరెక్టర్ దమ్మాలపాటి సత్యనారాయణ,తోట కూరి శివయ్య,అగ్రికల్చర్ కమిషన్ ఓ ఎస్ డి హరిప్రసాద్,కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ అరెమ్ రవి,ఎంపీవో పి.ప్రభాకర్ రెడ్డి, ఏఈవోలు బి.శ్రీ కన్య, జి.ఉష, బి.జగదీశ్వర్, రవికుమార్,భాస్కర్, దీపక్ రెడ్డి,రైతులు,లీప్స్ సంస్థ ప్రతినిధులు గున్న రాజేందర్ రెడ్డి,అభిలాష్, ఆనంద్,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్య,రైతు కమిషన్ సభ్యులు ఎం.సునీల్,రామ్ రెడ్డి గోపాల్ రెడ్డిని సెర్ప్ ఏపిఎం మాదాసు వెంకట రామారావు ఆధ్వర్యంలో సీసీలు కటికోల వీరభద్రం, పెరుగు మల్లయ్య, పి.శ్రీనివాస్, సరోజిని, ఇనపనూరి ప్రసాద్ తదితరులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## వెంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

### శాకాంబరీ దేవిగా అలివేలుమంగ, పద్మావతి దేవి

### నేటి నుండి మంగళవారం వరకు పవిత్రోత్సవాలు







**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్ట్ 2 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి వారికి శనివారంవేకువ జామున ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచా మృతాలతో సర్వాంగభిషేకంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని అమ్మవార్లను ముత్యాలకవచ అలంకారం చేసి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రావణ శుద్ధనవమి శనివారమును పురస్కరించు కొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ప్రత్యేకంగా అలివేలుమంగమ్మ, పద్మావతి అమ్మవార్లను శాకంబరీ దేవి అలంకారం చేసి భక్తులకుదర్శనంకల్పించారు ఆలయ ప్రధానఅర్చకులు శ్రీనివాసశర్మ మాట్లాడు తూ ఈనెల 3వతేదీ శ్రావణ శుద్ధ దశమి ఆదివారం నుండి శ్రావణ శుద్ధ ద్వాదశి 5 తేదీమంగళ వారం వరకు ఆలయము నందు పవిత్రోత్సవాలు నిర్వహించటం జరుగు తుందన్నారు. పవిత్రోత్సవాలు నిర్వహించు మూడురోజులు స్వామివారి నిత్యకళ్యాణ మహొత్సవంనురద్దు చేసినట్లు తెలిపారు. కావున భక్తులు గమనించి పవిత్రోత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహనరావు, సూపరిండెంట్ కే విజయ కుమారి, సోమయ్య,కృష్ణ ప్రసాద్, ముఖ్య అర్చకులు మార్తీ వెంకటరమణ, మురళీ మోహన శర్మ,రాజీవ్ శర్మ, రఘురామ కృష్ణ శాస్త్రి,రామకృష్ణ శాస్త్రి, చక్రధర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు

## పూర్ణచంద్రారెడ్డి వితరణతో విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ




**ఎర్రుపాలెం ,నవభూమి, ఆగస్ట్ 2 :** మండల పరిధిలోని మామునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు భీమవరం గ్రామానికి చెందిన దాత యర్రమల పూర్ణ చంద్రారెడ్డి వితరణతో ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయులు వెంకమ్మ ఆధ్వర్యంలో సైకిల్స్ శనివారం అందించారు. పూర్ణచంద్రారెడ్డి వితరణతో చోప్పకట్లపాలెంనుంచి మాము నూరు పాఠశాలకు వస్తున్న విద్యార్థుల ఒక్కొక్కరికి ఒక సైకిల్ చొప్పున ఇవ్వటం జరిగింది. దాతల సహాయ సహకారాలు ఉంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని వెంకమ్మ అన్నారు. పూర్ణ చంద్రారెడ్డికి ఉపాధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శైలజ,పుల్లయ్య,మారాబత్తులజమలయ్య ,కోట బాబి,శంకర్,లక్ష్మీ విద్యార్థులు ఉపా ధ్యాయులు ఉన్నారు.

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి అధ్యక్షతన

## పార్టీ మండల సన్నాహక సమావేశం







**తల్లాడ, నవభూమి, ఆగష్టు2-** తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలో తన స్వగృహం నందు బి ఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. మరియు మండల బి ఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్తు కార్య నిర్వహణ కార్యక్రమాలపై జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మండల నాయకత్వానికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో నుండి ప్రతినిధులు, కార్యకర్తలు , యువజన నాయకులు పాల్గొన్నారు. రానున్న సంస్థాగత ఎన్నికలు (ఎంపీటీసీ, సర్పంచ్) ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి పార్టీని విజయతీరాలకు తీసుకువెళ్లేందుకు కృతనిచ్చేయంతో పని చేయాలని వారు పార్టీ శ్రేయంగా ఆదేశించారు. అందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉన్నట్లు తమ అభిప్రాయాన్ని ముక్తకంఠంతో తెలియజేశారు ఇంత ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేయడానికి ముందుకు వచ్చిన ప్రతి కార్యకర్తను వారు ఈ సందర్భంగా అభినందించారు.

## గోదావరి వరదల సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

### ■ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు






**భద్రాచలం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** గోదావరి వరదల సమయంలో ముంపునకు గురి అయ్యే మండలాల్లోని ప్రజలు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకుపోతే వెంటనే ఎన్ డి ఆర్ ఎఫ్ బృందంను రంగము లోకి దించి సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి అవకాశం కలుగుతుందని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం నాడు సబ్ కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారథ్యంలో గోదావరి వరదల సమయంలో భద్రాచలం, దుమ్ముగూడెం, బూర్గంపాడు మండలాలలోని ముంపునకు గురి అయ్యే ప్రాంతములోని ప్రజలకు పోలీస్, రెవెన్యూ సిబ్బంది తీసుకోవలసిన జాగ్రత్తలపై, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు తో కలిసి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలకు ముంపునకు గురి అయ్యే మండలాలు మరియు గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు ప్రజలు పై అధికారుల దృష్టికి తీసుకొని రావాలన్నారు. అనుకోకుండా గోదావరి వరదకు కొట్టుకు పోయేటప్పుడు లైఫ్ జాకెట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలి రావచ్చని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో వాగులు, వంకలు పొంగుతూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలని అన్నారు. గోదావరి వరదల సమయంలో తీసుకోవలసిన రక్షణ చర్యలపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం డెమో ద్వారా తప్పనిసరిగా గ్రామాలలోని ప్రజలకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామాలలోని మనసులు కానీ, పశువులు కానీ నీటిలో కొట్టుకుపోతూ ఉంటే ప్రాణ నష్టం జరగకుండా చూడవలసిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం పైన ఉందని, గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా వరదల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ఉండాలని ఆయన అన్నారు. ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైన ప్రజలకు సిపిఆర్ ద్వారా ప్రాణ నష్టం జరగకుండా చూడవచ్చని సిపిఆర్ కి సంబంధించిన అవగాహన కూడా ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. అనంతరం వరదలలో కొట్టుకుపోయిన మనుషులను ఏ విధంగా కాపాడాలో డెమో ద్వారా ప్రాక్టికల్ గా ఎన్డీఆర్ బృందం సమావేశానికి వచ్చిన అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిటి ధనియాల వెంకటేశ్వరరావు ఎన్ డి ఆర్ ఎఫ్ టెన్త్ బెటాలియన్ డిఎఫ్ఓలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్ మరియు రెవెన్యూ, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల హక్కులకు భంగం కలిగించ వద్దు

**గార్ల, నవభూమి, ఆగస్టు 2:** ఆదివాసీల హక్కుల భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్న పాలక విధానాలను వ్యతిరేక చర్యలపై ఆదివాసీలు సంఘటితం ఉద్యమించాలని న్యూ డెమోక్రసి మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యుడు మహ్మద్ షర్ఫుద్దీన్ పిలుపునిచ్చారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో భాగంగా మండలం పరిధిలోని గుంపెళ్ళ గూడెం గ్రామంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు ఉంటామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు వారి హక్కులకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అపారంగా ఉన్న ఖనిజ సంపదను బడా వ్యాపారస్తులు, కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు అడవుల నుంచి వెళ్ళగొట్టేందుకు కుట్రలు చేస్తున్నాయని ఆయన అన్నారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం ఐక్య ఉద్యమాలకు సమాయత్తం కావాలని కోరారు. ఈ




కార్యక్రమంలో పార్టీ నాయకులు కోర్స రావి, నవీన్, రాంబాబు, పాల్గొన్నారు.

# నేడు తిరుమలాయపాలెం రైతు వేదిక వద్ద రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 03-** నేడు రాష్ట్ర మంత్రి పదవి శ్రీనివాస్ రెడ్డి పర్యటనఆదివారం సాయంత్రం 04.00 గంటలకు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామసహాయము నరేష్ రెడ్డిలో తెలిపారు . తిరుమలాయపాలెంలోని రైతు వేదిక వద్ద మండలానికి చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరవుతారని. కావున మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సకాలంలో అధిక సంఖ్యలో హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

**గమనిక :** లబ్ధిదారులు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకుని రాగలరు.

# నూతన తల్లాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఘనసత్కారం



**తల్లాడ, నవభూమి, ఆగష్టు: 2-** తల్లాడ మండలంలో ఇటీవల 36 మంది జర్నలిస్టు సమక్షంలో ఏకగ్రీవంగా తల్లాడ మండల నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గుడిపల్లి నారాయణను ఎన్నుకోవడం ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ రావు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడోసారి ఏకగ్రీవంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం వారి యొక్క విశేష సేవలను గుర్తించి. జర్నలిస్టు రంగంలో 30 సంవత్సరములుగా అనుభవం ఉన్న వ్యక్తి నిజం నిర్భయంగా రాస్తూ అందరితోనూ స్నేహభావంగా కలిగిన వ్యక్తిని మరోసారి ఎన్నుకోవడం హర్షదాయకం. దీని పట్ల ఆయనను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మరియు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డి వీర మోహన్ రెడ్డి, తల్లాడ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిదేవర అజయ్ కుమార్, రోబో, తోట నవీన్, పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన నిధులు గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**తిరుమలాయపాలెం నవభూమి ఆగస్టు 02-** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 లక్షల ఎకరాల భూములకు సాగు నీరు అందించే సీతారామ ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన నిధులు గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవన్ లో తుళ్లూరు నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం మండల మహాసభలో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీతారామ ప్రాజెక్ట్ ఖర్చు అంచనా పెంచి సోమవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 19, 325 కోట్ల రూపాయలకు ఆమోదం తెలిపింది అని రాష్ట్ర ప్రభుత్వం 2026 ఆగస్టు 15 నాటికి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భూములకు సాగునీరు అందిస్తామని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించారని అందుకు తగిన విధంగా నిధులు విడుదల చేయటానికి గ్రీన్ ఛానల్ సీతారామ ప్రాజెక్టు కోసం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు 365 రోజులు ఖమ్మం జిల్లాలో సాగుభూములు నిర్వహించాలంటే సీతారామ ప్రాజెక్ట్ పాలేరు అనుసందానం తోపాటు సీతమ్మ బ్యారేజ్ పూర్తి చేయాలని జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు 2024 ఆగస్టు 29 30 సెప్టెంబర్ 1 వచ్చిన వరదలకు తిరుమలయపాలెం మండలంలో ఇసుక మేటలు వేసిన రాకాసి తండా రైతులకు పరిహారం అరకోరగా అందించారని నేటికీ ఆ భూములను సాగు చేసే పరిస్థితి లేదు అన్నారు, గిట్టుబాటు ధరలు కోసం రైతులు ఉద్యమం లో భాగస్వాములు కావాలని కోరారు, జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా పాస్ పుస్తకాలు లేని సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు నిజాం కాలంలో జరిగిన సమగ్ర భూ సర్వే తప్ప 80 సంవత్సరాల నుంచి సమగ్ర భూ సర్వే లేకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నయని సమగ్ర భూ సర్వే చేయాలని డిమాండ్ చేశారు రైతు రుణమాఫీలో ఖమ్మం జిల్లాలో 40 శాతం రైతులు మిగిలిపోయారని రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ డివిజన్ నాయకులు కొమ్ము శ్రీను , డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్కె బషీరుద్దీన్ కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎనమద్ది రామకృష్ణ పాల్గొన్నారు అధ్యక్షులు తుళ్లూరు నాగేశ్వరావు. కార్యదర్శి బింగి రమేష్ పద్మనాభుల సుధాకర్ రావు రావుల విజయపాల్ రెడ్డి చిట్టెప్పరెడ్డి వెంకటరెడ్డి కొత్తపల్లి దామోదర్ రెడ్డి సోమనబోయిన అంజి మద్దిలేని శ్రీనివాస్ సనాతన చారి హోలియా బానోతు బాలు కెవిపిఎస్ డివిజన్ కార్యదర్శి కొమ్ము శ్రీను దాసరి మహేందర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బషీరుద్దీన్ చాగంటి శ్రీను నాగన్న అంగిరేకుల నరసయ్య నెరసుల వెంకటేష్ కొమ్ము నాగేశ్వరావు వీరారెడ్డి భరత్ ప్రసాద్ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

- ఆకలితో అలమటిస్తున్న గిరిజన విద్యార్థులు
- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్



**కొత్తగూడెం జూలై 2 నవభూమి ప్రతినిధి:** దమ్మపేట మండలంలో చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల హెచ్ఎం వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు పెద్దపీట వేసి ఉన్నత విద్యను అందించే క్రమంలో విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఏజెన్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగార్చే ప్రయత్నం కొనసాగుతుందని , చీపురుగూడెం ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు గిరిజన పేద విద్యార్థులని అలాంటి విద్యార్థులను మోసం చేస్తూ హెచ్ఎం మరియు వార్డెన్ సొమ్ము చేసుకోవడం బాధాకరమని, ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు చదువుకునే దానికోసం ఆశ్రమ పాఠశాలకు వస్తే వాళ్లని అడ్డాగా చేసుకొని సొమ్ము చేసుకుంటున్నారని ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే ఇందుకు కారణం అని పాఠశాలలో ఉండే విద్యార్థులకు వాళ్లు వేసుకునే హాజరు సంఖ్యకు ఏమాత్రం సంబంధం లేకుండా జిసిసి నుండి వస్తున్న అన్ని రకాల పప్పు ఉప్పు మంచి నూనె మొదలగు వాటిని అమ్ముకుంటూ గిరిజన విద్యార్థుల కడుపు కొడుతు హెచ్ఎం వార్డెన్ల లావాదేవీల మీద విద్యార్థులకు అందవలసిన గుడ్డు అరటిపండు స్నాక్స్ మొదలగు వాటిని కూడా పెట్టకుండా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై ఐటిఐ పిఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా సమితి పక్షణ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్,జిల్లా సమితి సభ్యులు రాజ్ కమల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టీఎఫ్ఐ రజతోత్సవ పతాకావిష్కరణ

**ఎర్రుపాలెం, నవభూమి, ఆగస్టు 2 :** మండల పరిధిలోని మీనవోలు జడ్పీహెచ్ఎస్ ముందు ఎస్టిఎఫ్ఐ(స్కూల్ టీచర్స్ ఫెడ రేషన్ ఆఫ్ ఇండియా) రజతోత్సవాల సందర్భంగా పతాకావిష్కరణ కార్యక్రమా న్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని టియస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నీలం అజయ్ కుమార్ ఎగురవేశారు. మండల ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అను మోలు కోటేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శి నండ్రు వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రజతోత్సవ మహాసభలు ఈ నెల 8,9,10 తేదీల్లో కలకత్తాలో జరుగుతాయని తెలి పారు.ఉపాధ్యాయసమస్యలపై ఎస్టిఎఫ్ఐ రాజీలేని పోరాటం చేస్తుందని,నూతన జాతీయ విద్యా విధానం 2020 ని రద్దు చేయాలని,నూతన సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమాన పని కి సమాన వేతనం చెల్లించాలని,కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగ,ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ మంజూరు చేయాలని అన్నారు.ఆదాయపన్ను స్లాబు రేట్లు సవరించాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు.ఈ సందర్భంగా ఎస్ టి ఎఫ్ ఐ మహాసభల పోస్టర్లను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి నీలం సైదారావు, వెంకటకృష్ణ, చలం,జీవన్,జి శ్రీనివాస్, సత్యనారాయణ, పుల్లయ్య, వజీరు, రాంబాబు,కాజా,సందీప్, శంకర్, భరత్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు వ్యాపారుల ఘన సన్మానం





**కొత్తగూడెం జూలై 2 నవభూమి ప్రతినిధి:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాబీర్ పాషా ఏకగ్రీవంగా మూడోసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెద్ద బజార్, చిన్న బజారు చెందిన ప్రముఖ వ్యాపారులు సాబీర్ పాషా ను ఆయన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. సాబీర్ పాషా మాట్లాడుతూ వ్యాపారులందరికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారులు మర్రిశెట్టి భవాని ప్రసాద్, ఆబిద్ హుస్సేన్, పల్లపోతు సాయి, హంసరాజ్ జకోటియా, మర్రిశెట్టి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల పరిశుభ్రతలో భాగంగా ముగ్గుల పోటీ



**ఖమ్మం, నవభూమి ఆగస్టు 2:** ఖమ్మం నగరపాలక సంస్త 16వ డివిజన్ మైనారిటీ గురుకుల స్కూల్ క్యాంపస్ నందు శనివారం అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఆదేశాలతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ కార్యక్రమ%శీ% ముగ్గుల పోటీల ద్వారా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఏఈ పర్యవేక్షణలో జవాన్లు గుమ్మడి రమేష్, యర్రా వెంకటనారాయణ పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సోమాజి గూడలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

## హాజరైన మంత్రి తుమ్మల, పొన్నం ప్రభాకర్, బండి రమేష్, అజారుద్దీన్‌లు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం శనివారం సోమాజిగూడలో జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అజారుద్దీన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...త్వరలో జరగనున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యకర్తలే వెన్నెముకగా నిలుస్తారని, పార్టీ అభివృద్ధిలో వారిది కీలక పాత్రనని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# నేడు ఏదులాపురం ఉద్యోగుల మహా సమ్మేళనం





**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 2:** ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘం మహా సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం నాయుడుపేట సర్కిల్ సమీపంలోని టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ లో విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

ఈ మహా సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఈనెల ఒకటో తారీకున బైక్ ర్యాలీ ద్వారా ఏదూలాపురం మున్సిపాలిటీ మొత్తం తిరిగి ప్రచారం కల్పించారు. రెండవ తేదీన పోస్టర్ ఆవిష్కరణ, కూడలిలో ఫ్లెక్సీలను కట్టుట, ఆటో జాతా, సోషల్ మీడియా, ప్రింట్, ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎస్ విజయ్ మాట్లాడుతూ.. ఈ సమ్మేళనానికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ శాఖల అధికారులు అందరూ పాల్గొంటారని తెలియజేశారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పెన్షనర్స్ పాల్గొని సభను విజయవంతం చేయాలని గౌరవ గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు కోరారు. ఈ సమావేశం ఎటువంటి రాజకీయాలకు తావు లేదని, కేవలం మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యం అని కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ గంధసిరి మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు బి శోభన్, బానోత్ కిషన్ నాయక్, ఎన్ శంకర్, ధరావత్ రాములు, టి వెంగళరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై దేవయ్య, ప్రచార కార్యదర్శి పెరుమాళ్ళపల్లి శ్రీనివాసులు, మహిళా కార్యదర్శి డి నాగమణి, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలు గుంటి మల్లికార్జున్, వై సాయిబాబా, ఎస్ వెంకటేశ్వర్లు, జే వీరన్న, భూక్యా కేశనాయక్, పి శ్రీనివాసరావు, డి ఎల్లయ్య , పి వెంకటేశ్వర్లు, టి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలి: కేవీపీఎస్





**ఖమ్మం రూరల్, నవభూమి, ఆగస్టు 2 :** మండలంలోని ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ అన్నారు. ఆశ్రమ పాఠశాలలో సమస్యల పరిష్కారం కోరుతూ కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేవీపీఎస్ బృందం మండలంలోని గొల్లగూడెం గ్రామ వద్ద గల గిరిజన ఆశ్రమ పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాలను, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించారు. హాస్టల్లో 421 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి సరిపడా బాత్రూములు, బెడ్స్ లేవని, విద్యార్థులంతా నేలపైనే పడుకుంటున్నారని, కనీసం పరుపులు కూడా ఇవ్వలేదని..ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి పగిడిపల్లి వెంకట్రావు మాట్లాడుతూ... గత 'వారం రోజుల క్రితం ఆశ్రమ పాఠశాలలో అనుమానస్పద స్థితిలో విద్యార్థిని మృతి చెందడం బాధాకరమన్నారు. రాబోయే సీజన్లో విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని, విద్యార్థులు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి తెలిపారు. కోతుల బెడద ఉన్నందున పాఠశాల చుట్టూ సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, వేడి నీళ్లు అందజేయాలని, ఒకేసారి వందమంది కూర్చునేలా డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 421 మంది విద్యార్థులకు 8 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారని, కనీసం 12 మంది కావాలని, సరిపడా సిబ్బందిని నియమించాలని కోరారు. ఆశ్రమ పాఠశాలల్లో సమస్యలను పరిష్కరించేందుకు కేవీపీఎస్ ఆధ్వర్యంలో త్వరలోనే కలెక్టర్ ను, మంత్రి పొంగులేటిని కలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు ఆరెంపుల ఉప్పలయ్య, మండల నాయకులు ఏపూరి మల్సూర్, తుమాటి వంశీ, వెలుతురు రామనాథం, నూకల బాలరాజు, ఎల్.సైదులు, నందిపాటి లక్ష్మయ్య, మునగాల నాగయ్య, మాతంగి వెంకన్న, ఏపూరి వర కుమార్, వెలుతురు పుల్లారావు, ఆరెంపుల సురేష్, పడిశాల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించిన యోగా బృందం

**జూలూరుపాడు,ఆగస్ట్ 02 (నవభూమి ప్రతినిధి)-** భావి సమాజానికి పెను ముప్పుగా పరిణమించిన ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడానికి విద్యార్థులంతా కంకణ బద్దులు కావాలని ప్లాస్టిక్ వినియోగం పై సమర శంఖం పూరిస్తున్న యోధుడు తిప్పర్తి శివ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ నివారణ పై విద్యార్థులకు స్థానిక ఆరోగ్య జీవన యాత్ర బృందం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ మానవుని ఆరోగ్య పరిరక్షణ లో కీలకంగా వ్యవహరించే పంచ భూతాలు కాలుష్య కాటుకు బలై విలవిల లాడుతున్నాయని దానితో ప్రజలు రోగాల పాలై ఇల్లు ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మార్పు ఇంటి నుంచే మొదలు కావాలని అందుకు విద్యార్థులే బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చేయి చేయి కలిపి నడిచి అవగాహన కల్పిస్తే ప్లాస్టిక్



వినియోగాన్ని తగ్గించి ప్రకృతి పరి రక్షణ సుసాధ్యమని వక్కాణించారు. జంక్ ఫుడ్ నివారించి సాత్విక ఆహారం తీసుకోవాలని శారీరక మానసిక ఆరోగ్య రక్షణ కు విద్యార్థులు యోగ పై ఆసక్తిని పెంచుకోవాలనిచెప్పారు. ఆరోగ్య జీవన యాత్ర యోగ గురువు వేల్పుల బోసు,బండ్ల వెంకటేశ్వర్లు, బాపట్ల వెంకటేశ్వర్లు,సత్యనారాయణ రాజు, ప్రధాన ఉపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య,రామిశెట్టి శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు. పాపకొల్లు ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తిపర్తి శివ ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టాలని ప్రత్యేక నినాదాలు వ్రాసిన దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు.

## శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**ఎర్రుపలెం, నవభూమి, ఆగస్టు 2:** జమలా పురంగ్రామంలోని శ్రీవెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలోశనివారం ఆల యానికి వచ్చినభక్తులకు దాతల వితరణ తో అన్నదానం నిర్వహించారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కర్నాటి నాగిరెడ్డి–వెంకట రావమ్మ దంపతులు,కర్నాటి సుధాకర్ రెడ్డి–సుభాషిని దంపతులు,వారి కుమార్తె మహంతి రెడ్డి, మధిర మండలం నిదానపురం గ్రామానికి చెందిన ఎర్రంరెడ్డి పున్నారెడ్డి–ఉమాదేవి దంపతుల వితరణతో శనివారం ఆలయా నికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. దాతలనుఅన్నదానసేవాసమితి సభ్యులు అభినందించారు. శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం భక్తులకు దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థలదాత,గౌరవ అధ్యక్షు రాలు కొడాలి విజయలక్ష్మి దేవి,సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీర మాచినేని వెంకటకృష్ణ, మాజీఈవోఅల్లూరి విష్ణుమూర్తి, కాకుమాను లీలాకృష్ణ,చొప్ప వరపు శ్రీనివాసరావు,రాజుపాలెం సొసైటీ అధ్యక్షుడు వెన్నపూస కృష్ణారెడ్డి,సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యూరియా కొరత ఎందుకొచ్చింది: రేవంత్ ప్రభుత్వంపై టీబీజేపీ చీఫ్ ప్రశ్నల వర్షం

**ఖమ్మం ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి రావాలని స్వాగతం పలికారు. ఇవాళ(మంగళవారం) ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు ఏబీఎన్‌తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్ 2004–2005లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చెప్పింది తప్పయితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని.. మీది తప్పు అయితే మీరు రాజీనామా చేస్తారా అని తుమ్మలకు సవాల్ చేశారు. తుమ్మల తనకు మిత్రులే అది తర్వాత సంగతి అని చెప్పుకొచ్చారు రామచంద్రరావు.

# రైతు చట్టాలపై అవగాహన ఉండాలి

■ రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్ కుమార్

**కారేపల్లి, నవభూమి, ఆగస్టు2:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు భూమికి భద్రత కల్పించటానికి రూపొందించిన భూ భారతిలో పేరుంటే భూమి హక్కు భద్రత ఉన్నట్లే అని తెలంగాణ భూ భారతి రూపకర్త, రైతు కమీషన్ సభ్యులు భూమి సునిల్‌కుమార్ అన్నారు. భూభారతి, రైతుహక్కులపై శనివారం కారేపల్లి మండలం అప్పాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సు జరిగింది. ఈసదస్సులో సునిల్‌కుమార్ మాట్లాడుతూ ధరణిలో లోపాల పుట్ట అని దానిని సవరించి రైతు భూమికి భద్రత, భరోసా కోసం తీసుకవచ్చిందే భూ భారతి అని అన్నారు. రాష్ట్రంలో సాగులో ఉన్న 18లక్షల ఎకరాలు ధరణిలో ఎక్కలేదన్నారు. ఆ భూములకు హక్కు కల్పించటానికి భూ భారతిలో అవకాశం కల్పించటం జరిగిందన్నారు. దానికి భూ రెవిన్యూ సదస్సులలో 30 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటారని ఆశించామని, రైతులకు సరైన అవగాహన లేక పోవటంతో కేవలం 8.44 లక్షలు మంది మాత్రమే దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం జీవనవిధానం నుండి వ్యాపారం రూపారంతరం చెందిందని రాష్ట్రలో 10 లక్షల ఎకరాలలో కార్పొరేట్ సంస్థలతో ఒప్పంద వ్యవసాయం సాగుతుందన్నారు. ఈ ఒప్పంద వ్యవసాయంకు ఎలాంటి ఎంవోయు లేక పోవటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. వ్యవసాయానాకి 174 న్యాయ చట్టాల సారంగా ఉందన్నారు. రైతు చట్టాలపై అవగాహనతో న్యాయ రక్షణ పొందవచ్చన్నారు. చట్టాలు వాడుకుంటేనే సాగు సాగుతుందాన్నరు.

లిఅనుభవదారు కాలం రావాలి –వైరా ఎమ్మెల్యే

ధరణిలో అనుభవదారుని కాలం లేక పోవటంతో రైతులు తీవ్రనష్టపోయారని



భూ భారతిలో ఆనుభవదారుని కాలం తీసుకరావాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కోరారు. ప్రాంతాల వారిగా చట్టాలు ఉన్నాయని వాటిని కాపాడుకుంటునే భూ భారతి పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ఏజన్సీ ప్రాంతంలో గిరిజన, గిరిజనేతరులు సోదరులుగా మసలుతున్నారన్నారు. ధరణిని తీసుకవచ్చిన కేసీఆర్ అనుభవదారుకాలంతొలగించి రైతు ఆత్మహత్యలు, భూతగాదాలకు కారకుడైనారని విమర్శించారు. ఈసందర్భంగా రైతులు తమ సమస్యలను రైతు కమీషన్ సభ్యులకు వివరించారు. నిషేదిత జాబితాలో పడిన భూములు, వారసత్వ భూమి బదాలాయింపు, కాస్తుకాలం వంటి సమస్యలు పరిష్కరించాలని రైతులు కోరారు. ఈకార్యక్రమంలో రైతు కమీషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, ఏవో బట్టు అశోక్‌కుమార్, నాయకులు తలారి చంద్రప్రకాష్, బానోత్ డ్వైల్లానాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాప్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ భీముడు, పాల్గొన్నారు.

# కేంద్రం సంక్షేమ పథకాలు ఇంటింటా ప్రచారం

■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు

**మణుగూరు ఆగస్టు 2 నవభూమి ప్రతినిధి:** గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ఇంటింటి ప్రచారం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నిర్ణయించిన నేపథ్యంలో శనివారం బిజెపి మణుగూరు శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత పేదలు సామాన్యులు మధ్యతరగతి వర్గాల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చిందని, మూడు నాలుగు తేదీల్లో మహా సంపర్క అభియాన్ కార్యక్రమం ద్వారా పార్టీ కార్యకర్తలు



పోలింగ్ బూత్ స్థాయిలోఇంటింటికి వెళ్లి ప్రజలకు ప్రభుత్వం యొక్క ఉద్దేశాన్ని వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పట్టా బిక్షపతి, జిల్లా నాయకులు కామసాని వీర మధుసూదన్, కుంజ రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి మురళీమోహన్, రాజు, ఉపాధ్యక్షులు ఏనిక రామచంద్రయ్య, యేనిక బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆహేలే ఖురేషీ కమిటీ ఆధ్వర్యంలో సాబీర్ పాషాకు ఘన సన్మానం





**కొత్తగూడెం జూలై 2 నవభూమి ప్రతినిధి:** సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా మూడోసారి సాబీర్ పాషా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆహేలే ఖురేషీ సొసైటీ కమిటీ అధ్యక్షులు జాఫర్ ఖురేషీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓల్డ్ డిపో కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఖురేషి సొసైటీ కొత్తగూడెంలో కమేల, ఖురేషి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయిమ్ ఖురేషి, అమీర్ ఖాద్రి, మొహమ్మద్ హుస్సేన్,రుక్కుముద్దీన్, మొహమ్మద్ సిరాజ్, ఖాసిం, ఎండి నసురు, గౌస్, ఫయాజ్, సుకూర్, నజీర్, ముఖిమ్, తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లిలో సౌత్ ఇండియన్ బ్యాంకు అధికారి అదృశ్యం

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, ఆగస్టు 2 :** కూకట్ పల్లిలోని సౌత్ ఇండియన్ బ్యాంక్‌లో పనిచేస్తున్న అధికారి శరన్ష్ తివారీ శుక్రవారం ఉదయం 10.15 గంటల నుంచి కనిపించడం లేదు. ఈ మేరకు బ్యాంకు మేనేజర్ దీపక్ లవలిచెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ధామ్తరి, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన శరన్ష్ తివారీ (28) ప్రస్తుతం మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం 9.45 గంటలకు కూకట్‌పల్లిలోని నెక్సస్ మాల్ సమీపంలో ఉన్న బ్యాంకు శాఖలో విధులకు హాజరయ్యారు. అనంతరం, 10.15 గంటల ప్రాంతంలో ఫోన్‌లో మాట్లాడుతూ బ్యాంకు నుంచి బయటకు వెళ్లారు. చాలా సేపటికీ తిరిగి రాకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఆయన మొబైల్‌కు ఫోన్ చేయగా, అది స్విచ్ ఆఫ్ అయి ఉంది. శరన్ష్ కోసం అందుబాటులో ఉన్న రెండు మొబైల్ నంబర్లకు ప్రయత్నించినా ఎలాంటి ఫలితం లేదని మేనేజర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయం ఆయన స్వస్థలంలో ఉన్న తల్లిదండ్రులకు కూడా తెలియజేయగా, వారికి కూడా తమ కుమారుడి గురించి సమాచారం లేదని చెప్పారని తెలిపారు